W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

వరంగల్

10-3-2026





08

## మౌలిక సౌకర్యాల కల్పనే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

విద్యా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అంకితభావంతో కృషి చేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండలంలోని దుబ్బ తండా పంచాయతీ పరిధిలోని భీముడు తండాలో దాత సహాయంతో రూ.20 లక్షలతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన, అమ్మాపురంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేపట్టి ప్రభుత్వ పాఠశాలలో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించారు.




06

## ఇసుక డీల్‌లో ఎస్సైపై వసూళ్ల ఆరోపణలు?

మహబూబాబాద్ జిల్లాలో ఇసుక ర్యాంప్ డీల్ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. జిల్లాలోని చిన్న గూడూరు మండల పరిధిలో ఇసుక ర్యాంప్ ఒప్పందం విషయంలో ఎస్సై ప్రవీణ్ రెడ్డి జోక్యం చేసుకుని రూ.1 లక్ష లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు బయటకు రావడంతో విషయం జిల్లాలో హాట్ టాపిక్ మారింది.




07

07

# బల్దియా వాహనాలకు నో డీజిల్

పాత బిల్లులు చెల్లిస్తేనే పెట్రోల్, డీజిల్ అందిస్తామని, లేదంటే ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని ఖరాఖండీగా చెప్పినట్లు సమాచారం. దీంతో గ్రేటర్ వరంగల్ మహానగరంలో గత కొన్ని రోజులుగా నగరంలో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోతున్నాయి.

## బంకుకు రూ.2.50కోట్ల బాకీ పడ్డ బల్దియా

### మున్సిపల్ చెత్త వాహనాలకు డీజిల్ పైసలు ఇవ్వని రేవంత్ సర్కార్

### డీజిల్ లేక కిలోమీటర్ మేర నిలిచిన బల్దియా వాహనాలు

హైదరాబాద్ మహా నగరం తర్వాత పేరుకే అతిపెద్ద నగరంగా గ్రేటర్ వరంగల్ నగరమని ప్రజా ప్రతినిధులు సభ సమావేశాల్లో పదేపదే చెబుతుంటారు. ఆచరణలోకి వస్తే గ్రేటర్ వరంగల్ అభివృద్ధిలో వెనుకబడిన నగరంగా చెప్పుకోవచ్చు. ప్రస్తుతం బల్దియా పరిస్థితి ఎలా ఉందంటే కనీసం చెత్త తరలించే ఆటోలకు డీజిల్ లేక బల్దియా వాహనాలు ఎక్కడికి అక్కడే కిలోమీటర్ మేరా నిలిచిపోయాయి. ఎందుకంటే బంకుకు బల్దియా రూ.2.50కోట్ల మేర పెండింగ్లో ఉన్న బకాయిలే కారణమని తెలుస్తోంది. బంకుల నిర్వాహకులు మాత్రం బకాయిలు చెల్లిస్తేనే ఇంధనం పోస్తామంటున్నారు.





08

## నగరాభివృద్ధిలో ఆ రెండు పార్టీలు విఫలం

గ్రేటర్ వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేయడంలో గత పదేళ్లు పాలన చేసిన బిఆర్ఎస్, ప్రస్తుతం రెండేళ్లు పాలన పూర్తి చేసిన కాంగ్రెస్ పార్టీ ఈ రెండు పార్టీలు పూర్తిగా విఫలమయ్యాయి అని బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అన్నారు. గ్రేటర్ వరంగల్ అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ భారీగా నిధులు కేటాయిస్తున్నారని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్ , డాక్టర్ వన్నాల వెంకటరమణ తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు.

# ప్రజావాణిలో అర్జీలను స్వీకరించిన కలెక్టర్

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై అధికారులకు దిశా నిర్దేశం






**హన్మకొండ మహా:** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దారుల తో కలిసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు అందించిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకం గా చేపడుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాల వివరాలను ప్రతిరోజు మధ్యాహ్నం రెండు గంటల్లో గా జడ్పీ సీఈఓ కు అందజేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మరుసటి రోజు ప్రజా పాలన ప్రణాళిక కార్యాచరణ కార్యక్రమంలో పాల్గొనే ప్రజా ప్రతినిధులు, అధికారుల వివరాలను ముందస్తుగా అందజేయాలన్నారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి విధులకు వచ్చేటప్పుడు, వెళ్లేటప్పుడు యాప్ లో అటెండెన్స్ తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు క్యాజువల్ లీవ్ కోసం ఆన్లైన్లో ముందస్తుగా నమోదు చేసుకోవాలని, ఆ పై అధికారుల అనుమతితో సెలవు పై వెళ్లాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీ పై చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సత్యపాల్ రెడ్డి, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, డిఆర్డిఓ మేన శ్రీను, జడ్పీ సీఈవో శేషాద్రి, పలు శాఖల జిల్లా అధికారులు తహసిల్దార్లు పాల్గొన్నారు.

# అభివృద్ధి లో మహిళల పాత్ర కీలకం

## ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోలేపాక అశోక్



**హన్మకొండ మహా:** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండల పరిధిలోని గ్రేటర్ మున్సిపాలిటీ 65 వ డివిజన్ లోని పలు గ్రామాల లో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోలేపాక అశోక్ ఆయా గ్రామాల మహిళలను శాలువాలతో సన్మానించి వారిని అభినందించారు. అనంతరం పోలిపాక అశోక్ మాట్లాడుతూ మహిళలే కుటుంబానికి, సమాజానికి చేస్తున్న సేవ అనిర్వచనీయమని వారి త్యాగం, కృషి, ప్రతిభ వల్లే ప్రపంచం ముందుకు సాగుతుందన్నారు. ప్రతి మహిళా గౌరవంతో, సమాన హక్కులతో జీవించే సమాజాన్ని నిర్మించాలన్నారు. కుటుంబ, సమాజ అభివృద్ధి లో తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 65 వ డివిజన్ అధ్యక్షులు అయ్యాల రామ్ రెడ్డి, వర్ధన్నపేట కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు ఆవుల పవన్ కళ్యాణ్, దేవన్నపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీపతి మల్లేశం, హసన్ పర్తి మండల యువ నాయకులు. లౌడియా తిరుపతి తండా ఇంద్రమ్మ కమిటీ మెంబర్, సుబ్బయ్య పల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు పుట్ట సురేందర్, వస్కుల చిరంజీవి, కొక్కిరాల రాజు, దేవన్నపేట మహిళా అధ్యక్షులు జన్ను పరంజ్యోతి, సందెల సరోజన, తదితరులు పాల్గొన్నారు.



# బడ్జెట్లో బీసీలకు 50 వేల కోట్లు కేటాయించాలి

## బీసీ డిక్లరేషన్ అమలు పరచాలని కలెక్టరేట్ ముందు ధర్నా

## బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు





**హన్మకొండ మహా:** ఈనెల 20వ తేదీన రాష్ట్ర శాసన సభలో ప్రవేశపెట్టే బడ్జెట్లో బీసీల సంక్షేమానికి అభివృద్ధికి 50 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్రాములు మాట్లాడుతూ 1930 నుండి నేటి వరకు కులగణనలో బీసీ జనాభా లెక్క తేల్చందున బహుజనులు అన్ని రంగాల్లో అవకాశం కోల్పోయారని సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా సాంఘికంగా వెనుకకు నెట్టి వేయబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికలైనా 42 శాతం రిజర్వేషన్ నిర్ణయించిన తర్వాతనే జరపాలన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో చేసిన వాగ్దానాలను అమలు జరపకుంటే బీసీల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం దేశ జన గణనలో కులగణన కచ్చితంగా జరిపి తీరాలని, జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. చట్టసభలలో బీసీలకు 50% రిజర్వేషన్ కల్పించాలన్నారు. నేదునూరి రాజమౌళి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం తరహా బీసీ రక్షణ చట్టం తెచ్చి అమలు జరపాలని, రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టులన్నింటి లో బీసీలకు 50 శాతం కేటాయించి అభివృద్ధిలో బహుజనులను భాగస్వాములు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్,బి సి హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కుంటి రాజేందర్, జిల్లా నాయకులు ప్రవీణ్ కుమార్, పొనుగోటి రామ్ గోపాల్ చారి, పూజారి అమృత, పూజారి నరేందర్, సుతార్ అన్వేష్, సుతారి మహేష్, సుర పద్మ, కస్తూరి, రజిత, మడికొండ శిరీష, వైనాల సుమలత, చామల రాణి బోయ దీప, కళ్యాణి, శివరాత్రి నరసింహ రాజు, పల్లపు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టండి

## ప్రమాదాలు చోటు చేసుకుంటున్న రోడ్డు విస్తరణ చేయాలి.. హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



**హన్మకొండ మహా:** హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలో వరంగల్ కరీంనగర్ మార్గంలో ఉన్న హసన్ పర్తి పెద్ద చెరువు కట్ట మూల మలుపు సమీపంలో తరచుగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుని ప్రాణనష్టం సంభవిస్తున్న నేపథ్యంలో జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి, సాగునీటి పారుదల, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులతో కలిసి ప్రమాదకరంగా ఉన్న బ్లాక్ స్పాట్స్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇటీవల జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశా) సమావేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు హసన్ పర్తి పెద్ద చెరువు కట్ట మూల మలుపు వద్ద చోటు చేసుకుంటున్న రోడ్డు ప్రమాదాలు, జరుగుతున్న ప్రాణ నష్టం పై ఎంపీ డాక్టర్ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, సంబంధిత అధికారులకు తెలియ జేయగా కలెక్టర్ అధికారుల తో కలిసి క్షేత్ర స్థాయిలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, రోడ్డు విస్తరణకు ఉన్న అవకాశాలను ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ అక్కడే సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రమాదాలు చోటు చేసుకున్న బ్లాక్ స్పాట్ ప్రాంతం లో రోడ్డు విస్తరణ చేపట్టాలని జాతీయ రహదారుల శాఖ అధికారులను ఆదేశించారు. దీంతో ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా వరంగల్ ప్రాజెక్టు డైరెక్టర్ భరద్వాజ్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, తహసీల్దార్ కిరణ్ కుమార్, పోలీస్ ఇన్స్పెక్టర్ చేరాలు , సాగు నీటి పారుదల, మున్సిపల్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సంరక్షణపై 5 కే రన్ కార్యక్రమం




**మహా వరంగల్ బ్యూరో:** రోగ్య సంరక్షణ పై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు 5కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో పోచమ్మ మైదాన్ జంక్షన్ నుంచి హనుమకొండ వెయ్యిస్థంభాల గుడి వరకు నిర్వహించిన 5కే రన్ ను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్‌లతో కలిసి మేయర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతిరోజు ప్రజల భాగస్వామ్యంతో వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిపారు. ప్రజల సహకారం, భాగస్వామ్యం ఉన్నప్పుడే ఏ అభివృద్ధి కార్యక్రమం అయినా విజయవంతం అవుతుందని పేర్కొన్నారు. ఆరోగ్య పరిరక్షణతో పాటు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ హెల్త్ రన్ నిర్వహించామని చెప్పారు. గ్రేటర్ వరంగల్ ప్రజలకు తాగునీటి సరఫరా, పారిశుధ్యం వంటి సేవలను జీడబ్ల్యూఎంసీ ద్వారా అందిస్తున్నామని మేయర్ తెలిపారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి 5కే రన్ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని, ప్రజల్లో ఆరోగ్యంపై చైతన్యం పెంచేందుకు ఇవి దోహదపడతాయని పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఆరోగ్యానికి మించిన ఆస్తి ఏదీ లేదని, ఆరోగ్యంగా ఉంటేనే జీవితంలో విజయాలు సాధించగలమని అన్నారు. ఈ 5కే రన్ పోచమ్మ మైదాన్ వద్ద ప్రారంభమై ఎంజీఎం కూడలి, ములుగు రోడ్ మీదుగా వెయ్యిస్థంభాల ఆలయం వద్ద ముగిసింది.ఈ ర్యాలీ ద్వారా ఆరోగ్యకర జీవన విధానం పై ప్రజల్లో అవగాహన కల్పించారు అనంతరం అధికారులు, యువత, ప్రజలు స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సురేష్ జోషి, బస్వరాజు కుమారస్వామి, జన్ను శిభారాణి, అదనపు కమిషనర్ చంద్రశేఖర్, సీహెచ్ఎంఓ డా. రాజా రెడ్డి, సీహెచ్ఓ రమేష్, హనుమకొండ డీవైఎస్ఓ అశోక్, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఎంహెచ్ఓ డా. రాజేష్ తదితరులు పాల్గొన్నారు.





## బీమా చెక్కు అంద జేసిన వెంకట్రామ్ రెడ్డి

**హన్మకొండ మహా:** హనుమకొండ లోని గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఖాతాదారుడు గట్టు రాజ్ నారాయణ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందగా ఈ నేపథ్యంలో, బ్యాంక్ అందించే ప్రమాద బీమా పథకం కింద మంజూరైన బీమా చెక్కును హనుమకొండ డీసీసీ అధ్యక్షులు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి నివాసంలో రాజ్ నారాయణ భార్య (నామిని) గట్టు సృజన కు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ మేనేజర్ ఎం సందీప్ కుమార్ ఆఫీసర్ ప్రశాంత్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆపద సమయంలో ఖాతాదారుల కుటుంబాలను ఆదుకోవడం లో బ్యాంక్ ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచిన బ్యాంక్ యాజమాన్యాన్ని ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అభినందించారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**





**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రజల నుండి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో దరఖాస్తుదారుల సమక్షంలోనే చర్చించారు. ప్రజావాణిలో స్వీకరించిన వినతులను ఆలస్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఒకే సమస్య పై దరఖాస్తుదారులు పదే పదే కార్యాలయాలకు రావాల్సిన పరిస్థితి రాకుండా చూడాలని సూచించారు. ఏదైనా సమస్యను పరిష్కరించలేని పరిస్థితి ఉన్నట్లయితే దానికి గల కారణాలను దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ముఖ్యంగా మహాత్మా గాంధీ మెమోరియల్ (ఎంజీఎం) ఆసుపత్రిలో దివ్యాంగుల సౌకర్యార్థం ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేయాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ ను కలెక్టర్ ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 113 దరఖాస్తులు అందినట్లు కలెక్టర్ తెలిపారు. అందులో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 46, జీడబ్ల్యూఎంసీకి సంబంధించినవి 21, ఇతర శాఖలకు చెందినవి 46 దరఖాస్తులు ఉన్నట్లు వెల్లడించారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తులు అధికంగా వచ్చిన నేపథ్యంలో వాటిని సంబంధిత తహసీల్దార్లకు ఎండార్స్ చేసి త్వరితగతిన పరిష్కారం కల్పించాలని ఆదేశించారు. రెవెన్యూ శాఖలో పెండింగ్ దరఖాస్తులు అధికంగా ఉన్న నేపథ్యంలో ఈ వారం ప్రజావాణి కార్యక్రమానికి సంబంధిత మండలాల తహసీల్దార్లను హాజరైయ్యారని, దరఖాస్తుదారులు తహసీల్దార్లతో నేరుగా ముఖాముఖి మాట్లాడే అవకాశం కల్పించడం వల్ల సమస్యల పరిష్కారం వేగవంతం అవుతుందని పేర్కొన్నారు. ప్రజలు కూడా ఈ విధానాన్ని స్వాగతించారు. అదే విధంగా వృద్ధుల సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను శిశు సంక్షేమ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులకు పంపించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో అందిన దరఖాస్తులపై సంబంధిత శాఖలు సమగ్ర ఫైలింగ్ నిర్వహించి, పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, వరంగల్ మరియు నర్సంపేట ఆర్డీవోలు సుమ, ఉమారాణి, హౌసింగ్ పీడీ శ్రీవాణి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డీసీఓ నీరజ, డీబీసీడీఓ పుష్పలతతో పాటు వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
10-3-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
వరంగల్
మహా పత్రిక
ANN తెలుగు

# మహిళల భద్రత, సైబర్ నేరాలపై అవగాహన ర్యాలీ




**మహా వరంగల్ బ్యూరో:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా శిఖా గోయల్, ఐ.పి.ఎస్, డైరెక్టర్, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆదేశాల మేరకు మహిళల భద్రత సైబర్ నేరాల పై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ వరంగల్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీ ఉదయం 9 00 గంటలకు వరంగల్ పోలీస్ హెడ్క్వార్టర్స్ లోని రాణి రుద్రమ హాల్ వద్ద ప్రారంభమై కేయూ జంక్షన్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో మహిళా ఎన్సిసి విద్యార్థినులు వరంగల్ కమిషనరేట్ కు చెందిన మహిళా పోలీస్ సిబ్బంది సుమారు 200 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలపై జరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజల్లో చైతన్యం కలిగిస్తూ, సైబర్ భద్రతపై తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేస్తూ, మహిళల సాధికారతకు మద్దతుగా ఈ ర్యాలీ నిర్వహించబడింది. ర్యాలీ సందర్భంగా సోషల్ మీడియా మోసాలు, ఆన్‌లైన్ పెట్టుబడి మోసాలు, సైబర్ వేధింపులు వంటి నేరాల నుంచి మహిళలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు భయపడకుండా వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులను సంప్రదించాలని సూచిస్తూ ప్రజల్లో అవగాహన పెంపొందించారు. ఈ ర్యాలీకి గిరి కుమార్ కల్కోట, ఎస్‌హెచ్ఓ, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ వరంగల్ నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ కె. అశోక్, షీ టీమ్స్ ఇన్‌స్పెక్టర్ సువర్ణ, ఎస్ఐలు శివ, చరణ్, అలాగే వరంగల్ కమిషనరేట్‌కు చెందిన మహిళా ఎస్ఐలు, మహిళా కానిస్టేబుళ్లు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.










# జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా మాక్ పార్లమెంట్

**తొర్రూరు మహా:** తొర్రూరు దంతాలపల్లి మండల కేంద్రం లోని పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులచే మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి వేణు మాధవ రెడ్డి మాట్లాడుతూ, భారత పార్లమెంట్ విధానంలో ఓ బడ్జెట్ సమావేశాన్ని తీసుకొని పార్లమెంట్ నిర్వహణ ఎలా ఉంటుందో విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఇందులో లోక్సభ స్పీకర్ ప్రధానమంత్రి వివిధ శాఖల మంత్రులు మరియు లోక్సభ సభ్యులు.ఈ పాత్రలు విద్యార్థులచే అభ్యాసం చేయించి మాక్ పార్లమెంట్ నిర్వహించడం జరిగింది. కార్యక్రమం అనంతరం ప్రధానోపాధ్యాయులు వేణు మాధవరెడ్డి మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులు కాబట్టి విద్యార్థులకు భారత రాజ్యాంగం, భారత పార్లమెంటు గురించి తెలియజే అనేక విషయాలు చేసుకున్నారని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. పాల్గొన్న, ప్రధాన మంత్రిగా నికిత,విద్యార్థులు,స్పీకర్ మహతి,ఇమ్రాన్,హోమ్ రాజశేఖర్,మెంబర్ ఆఫ్ పార్లమెంట్ మెనంబర్స్ పార్థు, గోపి చెంద్, ప్రణయ్, మహేష్, అఖిల్ వర్ధన్, సాయి సంకీర్త్, పవన్, అరుణ్, రేష్మిత, మనస్విని, సాత్విక, భువన కృతి తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**తొర్రూరు మహా:** తొర్రూరు దంతాలపల్లి మండలం లక్ష్మీపురం గ్రామంలో సర్పంచ్ నల్ల ఆంజనేయులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్ల తారమ్మ తో పాటు మరి కొంతమంది మహిళల ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు సమాజాన్ని తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషిస్తారని మహిళా శక్తి మహాశక్తి అని మహిళల యొక్క గొప్పతనాన్ని కొనియాడారు పాల్గొనడం జరిగింది వారి తో పాటు అంగన్వాడీ టీచర్స్ , ఆశ వర్కర్, మహిళా సంఘం లీడర్లతో పాటు గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# ఆధునిక నైపుణ్యాలను యువత పెంపొందించు కోవాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్




**హన్మకొండ మహా:** ములుగు రోడ్డు లోని ప్రభుత్వ ఐటిఐ వరంగల్ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా నిరుద్యోగ యువతకు ఉపాధి నైపుణ్యాలను పెంపొందించే ఉద్దేశంతో ఐటిఐ లలో ఆరు అధునాతన కోర్సుల ఉచిత శిక్షణ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువతి యువకులకు ఆధునిక నైపుణ్యాలను పెంపొందించి మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. డిగ్రీలు ఉంటే సరిపోదని ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు ఉంటేనే ప్రస్తుత పోటీ ప్రపంచంలో నిలబడగలరని అన్నారు. ఈ సందర్భంగా వరంగల్ ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ ఎం. చందర్ మాట్లాడుతూ అధునాతన కోర్సులలో ఉచిత శిక్షణ కోసం ఆసక్తి కలిగిన అభ్యర్థులు ములుగు రోడ్ లో ఉన్న ప్రభుత్వ ఐటిఐ వరంగల్ కార్యాలయంలో నేరుగా సంప్రదించి పేరు నమోదు చేసుకోవాలని కోరారు.






# బల్దియా ప్రజావాణి వెలవెల

## 53 ఫిర్యాదులు స్వీకరించిన అదనపు కమిషనర్

**మహా వరంగల్ బ్యూరో:** జీడబ్ల్యూఎంసి ప్రధాన కార్యాలయం లో సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమం జరిగింది. ఈ సందర్భం గా అదనపు కమిషనర్ చంద్రశేఖర్, వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు నగర ప్రజల నుండి వినతులు స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాలకు చెందిన అధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా టౌన్ ప్లానింగ-21, ఇంజనీరింగ-16, రెవిన్యూ-04, హెల్త్, శానిటేషన్- 07, నీటి సరఫరా- 04, హార్టికల్చం- 01, మొత్తం- 53 ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఏ సి పి లు, డి ఈ లు, సానిటరీ ఇన్స్పెక్టర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## కుసుమ్ రాజమౌళికి జిల్లా యంత్రాంగం ఘన నివాళులు



**మహా వరంగల్ బ్యూరో:** గ్రామ పాలనలో విశిష్ట సేవలు అందించిన గంగదేవిపల్లి మాజీ సర్పంచ్ కుసుమ్ రాజమౌళికు జిల్లా యంత్రాంగం తరఫున సోమవారం నివాళులు అర్పించారు. జిల్లా పరిపాలన తరఫున అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, జిల్లా పరిషత్ సీఈఓ రామ్ రెడ్డి ఆయన పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించి సేవలను స్మరించుకున్నారు. గ్రామాభివృద్ధి, సుస్థిర గ్రామ పాలనలో కుసుమ్ రాజమౌళి చేసిన కృషి ఆదర్శప్రాయమని తెలిపారు. ఆయన నాయకత్వంలో గంగదేవిపల్లి గ్రామం పరిశుభ్రత, ప్రజా భాగస్వామ్యం, సమగ్ర అభివృద్ధిలో దేశవ్యాప్తంగా ఆదర్శ గ్రామంగా నిలిచిందని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని జిల్లా యంత్రాంగం అభిప్రాయం వ్యక్తం చేసింది.

# మౌలిక సౌకర్యాల కల్పనే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

**తొర్రూరు,మహా:** విద్యా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అంకితభావంతో కృషి చేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండలంలోని దుబ్బ తండా పంచాయతీ పరిధిలోని భీముడు తండాలో దాత సహాయంతో రూ. 20 లక్షలతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన, అమ్మాపురంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేపట్టి ప్రభుత్వ పాఠశాలలో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి రావడం ఎంతో సంతోషకరమని తెలిపారు.గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆ గ్రామ సర్పంచ్లు ముద్దం సునీత వీరారెడ్డి,ధరావత్ విజయ లింబ, సీనియర్ నాయకులు డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు, గంజి విజయపాల్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, ఏఎంసి డైరెక్టర్ కందడి అచ్చిరెడ్డి, నాయకులు విక్రమ్ రెడ్డి, మహబూబ్ రెడ్డి, చెవిటి సధాకర్, సురేందర్ రాజు, జగన్, అరవింద్ సురేష్, అశోక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# సీకేఎం ఆసుపత్రిలో హెచ్‌పీవి వ్యాక్సినేషన్ ప్రారంభం

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని వరంగల్ ప్రభుత్వ సీకేఎం ఆసుపత్రిలో సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ప్రారంభించగా, సీకేఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ, 9 నుంచి 14 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ వ్యాక్సిన్ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అర్హత కలిగిన కౌమార దశ బాలికలు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సహాయంతో యు-విన్ పోర్టల్లో నమోదు చేసుకుని వ్యాక్సినేషన్ తీసుకోవాలని సూచించారు. వరంగల్ జిల్లాలో ఈ వయస్సు గల బాలికలు మొత్తం 9,824 మంది ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నర్సంపేట, సీకేఎం హాస్పిటల్ వరంగల్, ఎంజీఎం హాస్పిటల్ వరంగల్, ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేటలో ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించామని, తదుపరి దశలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా రొటీన్ ఇమ్యూనైజేషన్ కార్యక్రమంలో భాగంగా కొనసాగిస్తామని తెలిపారు. స్త్రీలు మానవ సమాజ అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారని, వారి ఆరోగ్య సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ప్రజలు అవగాహన పెంచుకొని వ్యాధి నిరోధక టీకాలు స్వచ్ఛందంగా తీసుకోవాలని సూచించారు. సీకేఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీదేవి మాట్లాడుతూ హెచ్‌పీవీ వ్యాక్సిన్ ప్రాధాన్యత పై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలకు సూచించారు. ప్రతి అర్హత కలిగిన బాలికకు ఈ వ్యాక్సిన్ అందేలా కృషి చేయాలని తెలిపారు. ఈ వ్యాక్సిన్ పూర్తిగా సురక్షితమైందని, భవిష్యత్తులో క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించడంలో ఇది సహాయపడుతుందని చెప్పారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి మరియు హెచ్‌పీవీ వ్యాక్సిన్ పర్యవేక్షణ అధికారి డాక్టర్ ప్రకాష్ తెలిపారు. కార్యక్రమం ప్రారంభమైన మొదటి రోజే 8 మంది బాలికలు వ్యాక్సిన్ తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గైనకాలజీ విభాగం హెచ్‌ఓడీ డాక్టర్ స్వరూప, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ స్వర్ణ సుధా, ఆర్ఎమ్ఓ డాక్టర్ మురళి, స్థానిక వైద్యాధికారి డాక్టర్ దిలీప్ కుమార్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, వైద్యులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, కౌమార దశ బాలికలు, ప్రజలు పాల్గొన్నారు.







# మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి

## రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు ప్రొద్దుటూరి గౌరి శంకర్.. వాసవి క్లబ్స్‌లో ఘనంగా మహిళా దినోత్సవం

**తొర్రూరు, మహా:** ప్రతి మహిళ సహకారంతోనే విజయం సాధ్యమవుతుందని, మహిళలు అన్ని రంగాల్లో ఎదగడానికి ముందుకు రావాలని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు ప్రొద్దుటూరి గౌరి శంకర్ చెప్పారు ఆదివారం రాత్రి అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలో ఉన్న వాసవి క్లబ్ తో పాటు అనుబంధ సంఘాలైన వాసవి సరస్వతి క్లబ్ ,వాసవి వనిత క్లబ్, అన్నపూర్ణ సిల్వర్ స్టార్ క్లబ్, వాసవి సీనియర్ సిటిజన్స్ కపుల్స్ క్లబ్, వాసవి చత్రపతి శివాజీ యూత్ క్లబ్, నా ఆధ్వర్యంలో ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ గా ఎన్నికైన చకిలేల అలివేని తో పాటు వివిధ రంగాల్లో ఉన్నవారిని ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న వారిని ప్రభుత్వ ఉపాధ్యాయునీలను ప్రైవేటు విద్యాసంస్థలలో పనిచేస్తున్న 30 మందికి పైగా వైశ్య మహిళలను గుర్తించి శాలువాలు షీల్డు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సమావేశం క్లబ్ అధ్యక్షులు గంగిశెట్టి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు ప్రొద్దుటూరు గౌరీశంకర్ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గోపారపు రామా ఉపేందర్లు పాల్గొని మాట్లాడుతూ సమాజంలో ఎన్నో క్లబ్బులు సేవలు అందిస్తున్నాయని వాసవి క్లబ్ తెలుగు రాష్ట్రాలలో ఆవిర్భవించి విదేశాలలో కూడా సేవలను విస్తరించి అవసరార్థులను ఆదుకుంటుందని చెప్పారు



మహిళలు ఆర్థికంగా ఎదగడానికి వాసవి క్లబ్ ద్వారా మీద పథకాలను రూపొందించి అందజేయడం జరుగుతుందని త్వరలో కుట్టుమిషన్ల పంపిణీ అందజేస్తూ స్వయం ఉపాధి పెంపొందించుకునే దానికి శిక్షణను ఇప్పిస్తూ శిక్షణ భృతి కూడా అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ అనుబంధ సంఘాలు కూడా తమ తమ స్థాయిలో సేవా కార్యక్రమాలను రూపొందిస్తూ గ్రామస్థాయిలో కూడా సేవలు అందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల బాధ్యులు వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు చిత్రాల రవి మాడుగుల నరసయ్య, వాసవి వనిత క్లబ్ అధ్యక్ష సంతోషిని జ్యోతి కోశాధికారులు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ , వాసవి క్లబ్ జోన్ చైర్మన్ చిదిరాల నవీన్ కుమార్, సోమారం గ్రామ సర్పంచ్, వివిధ క్లబ్ ల బాధ్యులు పాల్గొన్నారు.




# రవీంద్రభారతిలో ఘనంగా వర్చస్-2026 వేడుకలు

**మహా వరంగల్ బ్యూరో:** హైదరాబాదు లోని రవీంద్రభారతిలో అమృత విశ్వ విద్యాపీతమ్ ఆధ్వర్యంలో క్వెస్ట్ కౌన్సిల్ వర్చస్–2026 – సెలబ్రేషన్ ఆఫ్ మేధో ప్రకాశం విద్యా నైపుణ్య వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా క్వెస్ట్ కౌన్సిల్ కాంపిటీటివ్ ఎగ్జామినేషన్ లో అసాధారణ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను, యువ సాధకులను మెడల్స్ ప్రధానం చేసి శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిలో గణిత చాంపియన్ – వెలిషోజు శ్రీనిధి 9వ తరగతి, మెక్షిత్, శాన్వి, జయవర్ధన్ 9వ తరగతి సైన్స్ చాంపియన్ ఆడెపు, అక్షయ, 9వ తరగతి, ఇర్ఫాన్ ఇంగ్లీష్ చాంపియన్– వెలిషోజు శ్రీవిధ్వ 8వ తరగతి, కార్తికేయ 2వ తరగతి, తన్వీర్, కోమల్ తో పాటు జనరల్ నాలెడ్జ్ చాంపియన్ లుగా అచ్చ హర్షిత 9వ తరగత, అమూల్వ 4వ తరగతి విశ్వవక్రమనేన, ఆసిఫ్ లను ప్రముఖుల సమక్షంలో ఘనంగా సత్కరించారు. అంతేకాకుండా విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించడంలో కీలకపాత్ర పోషించిన ఉపాధ్యాయులు విద్యా విజయంతో పాటు విద్యార్థుల అభివృద్ధికి కృషి చేసిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ గడిదాసు కమలాకర్ వైస్ ప్రిన్సిపాల్, అచ్చ స్రవంతి ప్రీ ప్రైమరీ ఇన్చార్జి టీచర్ ఎక్సలెన్స్ అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ చైర్మన్ వట్నాల శ్రీనివాస్, డీన్ పి కళ్యాణ్ రామ్, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో బిజెపి కార్యకర్తలు చేరడం అవాస్తవం



**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 20 వ డివిజన్లో ఒక్క కార్యకర్త కూడా బిజెపి పార్టీని వదిలి పోలేదని బీజేపీ వరంగల్ జిల్లా కార్యదర్శి గోకె వెంకటేష్ ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల జరిగిన 20వ డివిజన్లో బిజెపి కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరినట్లు మంత్రి కొండా సురేఖ చేసిన ప్రకటన పూర్తిగా అవాస్తవమని ఆయన అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 20 వ డివిజన్లో ఒక్క కార్యకర్త కూడా బిజెపి పార్టీని వదిలి పోలేదని బిజెపి ప్రజల్లో బలంగా ఉందని తెలిసి వాళ్ల ఉనికి ఎక్కడ పోతుందనే భయంతో ఇలాంటి అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఇప్పటికైనా ఇలాంటి పనికిమాలిన ప్రకటనలు చేయొద్దని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి గోకె వెంకటేష్ సూచించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ పి కాళీ ప్రసాద్ రావు



**మహా వరంగల్ బ్యూరో:** పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండల్ చౌళ్ళపల్లి ఒగోనిపల్లి గ్రామానికి చెందిన ఆవుల లలిత రవీందర్ కుమారుడు నవీన్ ప్రిష్మ సంగెం మండలం బికోజి నాయక్ తండకు చెందిన సపోర్టు ధ్వాలి ఈశ్వర్ నాయక్ కుమారుడు శ్రవణ్ కుమార్ ఉమాదేవి రిసెప్షన్ వేడుకల్లో బీజేపీ రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి. పగడాల కాళీ ప్రసాద్ రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి కానుకలు అందజేసి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌళ్ళపల్లి గ్రామ సర్పంచ్ మోరె రాజేశ్వరరావు మండల ప్రధాన కార్యదర్శి రవ్వ శివప్రసాద్ సంగెం మండల్ అధ్యక్షులు దామెరుపుల చంద్రమౌళి ఆర్టిఐ యాక్ట్ జిల్లా కన్వీనర్ ఎదులపురం శ్రావణ్ కుమార్ ఉపాధ్యక్షులు పూజారి రవి పిసాల సాంబయ్య, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బల్దియా వాహనాలకు నో డీజిల్




**మహా వరంగల్ బ్యూరో:** హైదరాబాద్ మహా నగరం తర్వాత పేరుకే అతిపెద్ద నగరంగా గ్రేటర్ వరంగల్ నగరమని ప్రజా ప్రతినిధులు సభ సమావేశాల్లో పదేపదే చెబుతుంటారు. ఆచరణలోకి వస్తే గ్రేటర్ వరంగల్ అభివృద్ధిలో వెనుకబడిన నగరంగా చెప్పుకోవచ్చు. ప్రస్తుతం బల్దియా పరిస్థితి ఎలా ఉందంటే కనీసం చెత్త తరలించే ఆటోలకు డీజిల్ లేక బల్దియా వాహనాలు ఎక్కడికి అక్కడే కిలోమీటర్ మేరా నిలిచిపోయాయి. ఎందుకంటే బంకుకు బల్దియా రూ.2.50కోట్ల మేర పెండింగ్లో ఉన్న బకాయిలే కారణమని తెలుస్తోంది. బంకుల నిర్వాహకులు మాత్రం బకాయిలు చెల్లిస్తేనే ఇంధనం పోస్తామంటున్నారు. గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ బల్దియా వాహనాలకు సెంట్రల్ జైలు ఆధ్వర్యంలో నడుపుతున్న పెట్రోల్ బంక్ నుంచి అందుతున్న డీజిల్, పెట్రోల్ సరఫరాను జైళ్ల శాఖ అధికారులు నిలిపివేశారు. దీంతో చేసేది ఏమీ లేక సిబ్బంది కార్మికులు బల్దియా చేతులెత్తేశారు. దీంతో బల్దియా చెత్త తరలింపు వాహనాలు, దోమల నియంత్రణకు ఉపయోగించే ఫాగింగ్ మిషన్లకు అందించే ఇంధనాన్ని నిలిపివేశారు. బంకులకు చెల్లించాల్సిన పాత బిల్లులు చెల్లిస్తేనే పెట్రోల్, డీజిల్ అందిస్తామని, లేదంటే ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని ఖరాఖండిగా చెప్పినట్లు సమాచారం. దీంతో గ్రేటర్ వరంగల్ మహానగరంలో గత కొన్ని రోజులుగా నగరంలో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోతున్నాయి.



FOLLOW: @ANNTELUGU
10-3-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
వరంగల్
మహా పత్రిక
ANN తెలుగు


# నగరాభివృద్ధిలో ఆ రెండు పార్టీలు విఫలం

- వరంగల్ అభివృద్ధి పై కేంద్రం ప్రత్యేక నజర్
- వరంగల్ కు భారీగా నిధులు కేటాయిస్తున్న ప్రధాని మోదీ
- అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కు నిధులు కేటాయించడం అభినందనీయం
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్
- ప్రధాని మోదీ కటౌట్ కు క్షీరాభిషేకం, పులాభిషేకం చేసిన బిజెపి శ్రేణులు

**మహా వరంగల్ బ్యూరో:** గ్రేటర్ వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేయడంలో గత పదేళ్లు పాలన చేసిన బిఆర్ఎస్, ప్రస్తుతం రెండేళ్లు పాలన పూర్తి చేసిన కాంగ్రెస్ పార్టీ ఈ రెండు పార్టీలు పూర్తిగా విఫలమయ్యాయి అని బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అన్నారు. గ్రేటర్ వరంగల్ అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ భారీగా నిధులు కేటాయిస్తున్నారని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్ , డాక్టర్ వన్నాల వెంకటరమణ తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ కాంగ్రెస్ పాలన పై జిల్లా అధ్యక్షులు మండిపడ్డారు. ఇటీవల కేంద్ర పథకం అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ద్వారా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పథకానికి నిధుల సమీకరణ లో భాగంగా విదేశీ సహాయం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో కలిసి కేంద్రం నిధుల్ని సమీకరించడం తో గంట రవికుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం గ్రేటర్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో భారత ప్రధాని నరేంద్ర మోదీ కటౌట్ కు క్షీరాభిషేకం తో పాటు పూలాభిషేకం చేశారు. అనంతరం గంట రవికుమార్ మాట్లాడుతూ ఈ పథకం కింద 5257.20 కోట్లతో చేపట్టే పనులకు పాలనా పరమైన అనుమతి మంజూరు చేస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమన్నారు. కేంద్రం భారీగా నిధులు ఇస్తున్న ఖర్చు చేయడంలో గత ప్రభుత్వం ప్రస్తుతం కాంగ్రెస్ పాలకులు పూర్తిగా విఫలం అవుతున్నారని పేర్కొన్నారు. గ్రేటర్ వరంగల్ అభివృద్ధి పై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని గంట రవికుమార్ అన్నారు. ఇప్పటికే ఎయిర్పోర్టు మంజూరు చేసిన కేంద్రం.., తాజాగా అండర్ డ్రైనేజీకి నిధులు మంజూరు చేసిందని.. ఇప్పటికే స్మార్ట్ సిటీ లో భాగంగా అనేక నిధులు ఇచ్చి నగరం రూపురేఖలు మార్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో హామీలు తప్ప అభివృద్ధి చేసింది లేదని విమర్శించారు. ఓట్ల కోసం ఇచ్చే హామీలు తప్ప ప్రజల బాగోగులు పట్టించుకున్న దాఖలు లేవని దుయ్యబట్టారు. కేంద్రం నిధులు ఇస్తున్న.. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. బండ్ పనుల్లో ఆలస్యం చేస్తున్నారని విమర్శించారు. గ్రేటర్ వరంగల్ ఇప్పటివరకు అభివృద్ధి చెందిందంటే అది కేవలం కేంద్ర ప్రభుత్వం నిధులతోనే అని స్పష్టం చేశారు. వరంగల్లో బిజెపి ఎమ్మెల్యే కానీ ఎంపీ అభ్యర్థి లేకపోయినా కూడా కేంద్రం నిధులు ఇస్తుందని.. అదే అధికారంలో ఉంటే ఇంకేం నిధులు వస్తాయని గంట రవికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు రత్నం సతీష్ షా, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, బిజెపి కార్పొరేటర్ గందె కల్పనా నవీన్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కందిమల్ల మహేష్, బైరి నాగరాజు తో పాటు జిల్లా పదాధికారులు, వివిధ మోర్చా జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు, బిజెపి నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.








# ఇసుక డీల్‌లో ఎస్సైపై వసూళ్ల ఆరోపణలు?

### లక్ష డిమాండ్ ఆన్లైన్‌లో 20 వేలు చేశామని బాధితుల ఆరోపణ

**మహా వరంగల్ బ్యూరో:** మహబూబాబాద్ జిల్లాలో ఇసుక ర్యాంప్ డీల్ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. జిల్లాలోని చిన్న గూడూరు మండల పరిధిలో ఇసుక ర్యాంప్ ఒప్పందం విషయంలో ఎస్సై ప్రవీణ్ రెడ్డి జోక్యం చేసుకుని రూ.1 లక్ష లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు బయటకు రావడంతో విషయం జిల్లాలో హాట్ టాపిక్ మారింది. చిన్న గూడూరు మండలానికి చెందిన ఆంగోత్ బాలకృష్ణ ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్న ఇసుక ర్యాంప్ ను పోలీసులు సీజ్ చేసిన క్రమంలో ఎలాంటి కేసులు నమోదు చేయకుండా ఉండేందుకు స్థానిక ఎస్సై ప్రవీణ్ రెడ్డి రూ.1 లక్ష ఇవ్వాలని ఒత్తిడి చేసినట్లు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో మొదటగా రూ.20 వేలును ఫోన్ పే ద్వారా చెల్లించామని, మిగిలిన రూ.80 వేలును మూడు రోజుల్లో చెల్లిస్తామని ఫోన్ పే లో ఓ సందేశాన్ని పంపినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన ఫోన్ పే లావాదేవీల స్క్రీన్ షాట్లు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ వ్యవహారం పై వాస్తవాలను బయట పెట్టేందుకు ఆంగోత్ బాలకృష్ణ తన భార్యతో కలిసి మీడియా ముందుకు వెళ్లేందుకు సిద్ధమవుతున్న క్రమంలో సమాచారం అందుకున్న పోలీస్‌లు వారిని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసినట్లు స్థానికులు చెబుతున్నారు. బాలకృష్ణ దంపతులను అరెస్ట్ చేయడంపై వారి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాస్తవాలు చెప్పడం నేరమా? లంచం డిమాండ్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాల్సింది పోయి, విషయం బయటపెట్టిన వారినే అరెస్ట్ చేయడం ఎంతవరకు సమంజసం?" అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. బాలకృష్ణ దంపతులను వెంటనే విడుదల చేయాలని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటన పై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి నిజానిజాలు వెలికితీయాలని స్థానికులు కోరుతున్నారు. ప్రస్తుతం ఈ వ్యవహారం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటన పై అధికారికంగా పోలీస్ శాఖ నుంచి పూర్తి వివరాలు వెలువడాల్సి ఉంది. విచారణ అనంతరం అసలు నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని స్థానికులు భావిస్తున్నారు.ఇదే అంశం పై స్థానిక ఎస్సై ప్రవీణ్ రెడ్డి మీడియాకు వివరణ ఇచ్చారు. ఇదంతా ఉద్దేశపూర్వకంగా ఇరికించే ప్రయత్నం చేశారని ఇసుక ర్యాంపు విషయంలో డబ్బులు డిమాండ్ చేసాము అనేది పూర్తిగా అవాస్తావమని నా ప్రమేయం లేకుండా నా ఫోన్ పే కు డబ్బులు పంపగానే వెంటనే ఇదే విషయాన్ని నా పై అధికారుల దృష్టికి తీసుకెళ్లా.. ఇందులో నన్ను ఇరికించేందుకు నాపై అనేక నిరాధార ఆరోపణలు చేస్తున్నారు. ఉన్నత అధికారుల విచారణలో అన్ని విషయాలు బయటపడు తాయనే నమ్మకం నాకుందని తెలిపారు.

# కాళోజీ కళాక్షేత్రంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

### పాల్గొన్న మేయర్, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, కుడా చైర్మన్



**హనుమకొండ మహా:** హనుమకొండ లోని కాళోజీ కళాక్షేత్రంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నీలిమ దంపతులు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ తమ ప్రతిభను చాటుకుంటున్నారని అన్నారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మహిళల సాధికారతకు ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళల అభ్యున్నతికి ప్రభుత్వాలు చేపడుతున్న కార్యక్రమాలను వారు వివరించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న మహిళా ఉద్యోగులను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల ప్రతినిధులు, కార్పొరేటర్లు, అధికారులు, మహిళలు పాల్గొన్నారు.



